# శ్రీ రామ చంద్ర మిషన్®

# ఎఖోస్ ఇండియా

మే 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 3


ప్రణామములు,

ప్రియతమ బాబూజీ మహారాజ్ జన్మదిన వేడుకలు బరోడాలోను, దేశమంతటా అన్ని సెంటర్లలోను జరుపుకోబడ్డాయి. దేశవ్యాప్తంగా ఈ ఉత్సవాలు అభ్యాసీల ఆధ్యాత్మిక దాహార్తిని తీర్చాయి అనే విషయాన్ని చెప్పనవసరం లేదు. మాస్టర్‌గారి నుండి వచ్చిన కొంగ్రొత్త బహుమానం మరియు ఈ సంవత్సరంలో జరిగిన ముఖ్యమైన పుస్తక ఆవిష్కరణ "విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్ - ఎ సెకండ్ రివిలేషన్". మనం ఆలోచించడానికై, హృదయంతో అనుభూతి చెందడానికై మన జీవితాలలో విలీనం చేసుకోవడానికై ఇది మనకు మరో జ్ఞాన భాండాగారము.

ఈ సంచికనందు భారతదేశంలోని అనేక పట్టణాలలో మాస్టర్‌గారు జరిపిన విస్తృత పర్యటనలు వివిధ సెంటర్లలో జరిగిన శిక్షణా కార్యక్రమములు, ఓపెన్ హౌస్ సమావేశములు మరియు విలువల ఆధారిత ఆధ్యాత్మిక విద్యా కార్యక్రమములు (VBSE), సెంటర్ ఆఫ్ లైట్ విభాగములో రాయ్‌చూర్ ఆశ్రమం గూర్చి వివరాలు పొందుపరచబడ్డాయి.

జులై 2009 సంచిక కొరకై వార్తా వ్యాసాలను పంపవలసిన ఆఖరు తేదీ 15 జూన్ 2009. ఆయా సంబంధిత ZIC ల ద్వారా సందర్భానికి సరిపడు ఫోటోలు, వివరాలతో సహా పంపవలెను.

అభివాదాలతో,

సంపాదక వర్గం



### విశ్వ ప్రార్థన

మన మిషన్‌లో రాత్రి 9 గంటల ప్రార్థనను చాలామంది అభ్యాసీలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైనది మరియు అలా నిర్లక్ష్యం చేయతగనిది. ఇది ప్రకంపనల స్థాయిలో అందరినీ సమీకృతం చేసే విషయానికి మరియు హృదయాల కలయికకు సంబంధించినది. తద్వారా "ఎగ్రెగార్" సంభవించడానికి సానుకూలమవుతుంది. అంటే సాధన చేసే అభ్యాసీల నడుమ సూక్ష్మమైన బంధం ఏర్పడుతుంది. ఈ ఆచారాన్ని నిర్లక్ష్యం చేయ కూడదు. ఇలా కోరడంలో హద్దు మీరడం అవుతుందా. అందరికీ ఈ అవగాహన కలగడం విజ్ఞత అవుతుంది. కొన్ని క్షణాలు అంతర్దృష్టితో ఉండడం వలన, ఆలోచనను ఒకేచోట కేంద్రీకృతం చేయటం వలన మిషన్‌కు మేలు జరుగుతుంది. అంటే తమ దివ్య మాస్టర్‌ను అనుసరించడానికి నిర్ణయం తీసుకున్న సోదరీ సోదరులకు మేలు జరుగుతుంది. అందరి శ్రేయస్సు కొరకై వివేకవంతులు దీనిని జ్ఞాపకం ఉంచుకొందురు గాక.

– బాబూజీ మహరాజ్

## మాస్టర్‌గారి పర్యటనలు

### కోల్‌కత

ఉత్తర భారతదేశమున జనవరి, ఫిబ్రవరి మాసాలలో విస్తృతముగా పర్యటించిన అనంతరం మాస్టర్‌గారు ఫిబ్రవరి 19న ముంబై మీదుగా ఇండోర్ నుండి కోల్‌కత విచ్చేసారు. వారు బడలికతో నలతగా కనిపించారు. సో॥ అజయ్‌భట్టర్ నివాసమైన "డివైన్ బ్లిస్" (Divine Bliss) నందు విశ్రాంతి తీసుకున్నారు. మరునాడు మాస్టర్ కంప్యూటర్‌పై అధిక సమయం వరకూ పనిచేయడం చూస్తే ఈ వయస్సులో వారు అంత సమయం వరకూ ఎలా పని చేయగలుగుతున్నారో అని ఆశ్చర్యం కలుగుతుంది. 22వ తేదీ రెండవ CREST (Center for Research, Sadhana & Training మొదటి CREST బెంగుళూరులో నిర్వహణలో ఉంది.) భవన నిర్మాణ అభివృద్ధి కార్యక్రమములను పర్యవేక్షించుటకై ఖరగ్‌పూర్ చేరుకున్నారు. మాస్టర్ సత్సంగం నిర్వహించి కోల్‌కతకు తిరుగు ప్రయాణమైనారు. అక్కడ నుండి 24వ తేదీన చెన్నై చేరారు






### చెన్నై

ఉత్తర భారతదేశమంతటా దీర్ఘ పర్యటన అనంతరం మాస్టర్ చెన్నైలో ఉన్నారు. అంతకు మునుపు మాస్టర్ సత్కోల్‌లో "విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్ – ఎ సెకండ్ రివిలేషన్" ఏప్రిల్ 30న విడుదల అవుతుందని చెప్పారు. మార్చి 1వ తేదీన మనపాక్కంలో తిరిగి మాట్లాడారు. "ఈ పుస్తకాలు సహజమార్గ బైబిల్‌గా రూపొందుతాయి. మీరు మొదటి సంపుటిని సముచితమైన శ్రద్ధతో చదివి ఉన్నట్లయితే, ఈ సందేశాలు ప్రపంచం ఆవలి నుండి వచ్చినవి. అవి 'శృతి' అని పిలిచే అర్హతను పొందాయి. శృతి అంటే బహిర్గతమైన జ్ఞానం, వినికిడి జ్ఞానం కాదు, ఆలోచనా జ్ఞానం కాదు, మేధా జ్ఞానం కాదు, మానవ రచితం కాదు, బాబూజీ మానవజీవితం గడిపారు. వారు దివ్యులు. దీని కొరకై నీవు చెల్లించవలసిన మూల్యం వైపు చూడవద్దు" అని అన్నారు.

మాస్టర్ అభ్యాసీలతో ఇష్టాగోష్టి జరుపుతున్నప్పుడు కూడా మనలో ప్రతీ ఒక్కరికీ వారి గురుదేవుల సందేశాలు చేరవలెననే అభిలాష, ఆత్రుత వారిలో వ్యక్తమవుతోంది. ఈ విధంగా ఖర్చుపెట్టిన ధనం ఉపయుక్తమైనదని వారన్నారు. సత్సంగం ముందుగా మాట్లాడిన అరుదైన సందర్భాలలో ఇది ఒకటని మాస్టరన్నారు.

### పూనే

మార్చి 12వ తేదీన విమానాశ్రయంలో అధిక సంఖ్యలో అభ్యాసీలు వారికి స్వాగతం పలుకుతుండగా మాస్టర్ పూనే చేరుకున్నారు. ఆ తరువాత కొద్ది రోజులలో మహారాష్ట్రలోని వివిధ సెంటర్లనుండి దాదాపు 1700 అభ్యాసీలు పన్‌చెట్‌లోని SMSF రిట్రీట్ సెంటర్‌కు చేరుకున్నారు. 13వ తేదీన మాస్టర్ సత్సంగం నిర్వహించారు. తదుపరి భజనలు ఆలపించబడ్డాయి. 14వ తేదీన అభ్యాసీల దినచర్య ధ్యానంతోను, వారి వారి అనుభవాలను పంచుకోవడంలోను, మాస్టర్‌గారి ప్రసంగములతో కూడిన డివిడి & విసిడిలను చూడడంతోను గడిచింది. 15వ తేదీన మాస్టర్ ప్రసంగంలో "మన ఆశ్రమాలు క్రమేపీ సానుకూలమైన సహచర్యం, బాధ్యతారహితమైన మాటలు, కబుర్లతో కూడిన సమావేశాలకు వేదికలుగా తయారవుతూ, సహజమార్గ సాధనకు, సిద్ధాంతాలకు అతి తక్కువ సమయం వెచ్చించబడుతోందని నాకనిపిస్తోందన్న" ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రసంగం అనంతరం చిన్నారుల ప్రదర్శనను తిలకించి మధ్యాహ్నం గం. 2–30 ని॥లకు రిట్రీట్ సెంటర్ నుండి బయలుదేరారు. ఈ పర్యటనలో మాస్టర్ అధిక సంఖ్యలో ప్రశిక్షకులను చేయడం, ఎంతోమంది అభ్యాసీలను కలుసుకోవడం జరిగింది.







## పన్వేల్/ముంబై





మార్చి 15వ తేదీన మాస్టర్ పన్వేల్ ఆశ్రమానికి చేరగా సంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించిన సోదరీలు వారికి స్వాగతం పలికారు. ప్రయాణపు బడలికతో ఉన్నప్పటికీ వారు ముంబై చుట్టుప్రక్కల సెంటర్ల నుండి వచ్చిన దాదాపు 1000 మంది అభ్యాసీలకు సాయంత్రం 5 గంటలకు సత్సంగం నిర్వహించారు. సత్సంగం తరువాత వారు మేడపైన నడుస్తూ ఆ ఎత్తునుండి అగుపడే పచ్చదనాన్ని (Green Zone) ఆస్వాదించారు. తరువాత పున్నమి వెన్నెలలో అక్కడే అభ్యాసీలతో కొంత సమయం గడిపారు.

మార్చి 16 ఉదయం గం.5-45 ని॥లకు మేడపైన కొద్దిసేపు నడచిన తరువాత అభ్యాసీలతో కలసి కాఫీ సేవించారు. ఉదయం 9 గంటలకు సత్సంగం నిర్వహించబడినది. అటు పిమ్మట భజన ఆలాపన జరిగింది. మాస్టర్ మధ్యాహ్న పూర్వం గ్రీన్ జోన్‌కు వెళ్ళి ఒక మామిడి చెట్టు క్రింద విశ్రాంతిగా కూర్చున్నారు. మాస్టర్‌గారి దారికి అడ్డు రాకూడదని ఒక అభ్యాసీ దారిలో గల మామిడి చెట్టు కొమ్మను ఎత్తబోతుంటే, కొమ్మను ఎత్తవద్దు, దానిని వదలివేయి. అది చాలా సున్నితమైనది. ప్రకృతిముందు మనం తల వంచడం నేర్చుకోవాలి అని మాస్టర్ అన్నారు. మాస్టర్ స్త్రీల దుస్థితిపై మాట్లాడుతూ "స్త్రీల జీవితం, ముఖ్యంగా భారతదేశంలో, జన్మించినప్పటినుండి మరణించేవరకూ కష్టాలతో నిండి ఉంటుంది. ఎందుకంటే వారు వేరొకరిపై ఆధారపడి ఉంటారు" అని అన్నారు. గ్రీన్ జోన్ నుండి మరలి వచ్చేటప్పుడు పిల్లల క్రమశిక్షణను మెచ్చుకుని, ప్రతి ఒక్కరికీ చాక్లెట్ల్ పంచారు.

ఒక డాక్టర్ అడిగిన ప్రశ్నకు "నీవు నిరంతర స్మరణలో పనిచేస్తూ ఉంటే వచ్చే ఫలితం మిలియన్ రెట్లు శ్రేష్టముగా ఉంటుంది", అని మాస్టర్ సమాధానమిచ్చారు. 99.9% ప్రశ్నలు కోరికలనుండి ఉత్పన్నమవుతాయని ఒక అభ్యాసీకి బాబూజీ ఇచ్చిన సమాధానాన్ని ఉదహరిస్తూ "మంచి పనులు చేయడానికి నా అనుమతి అడుగనవసరం లేదు, మరియు చెడ్డ పనులను నేను అనుమతించను" అని అన్నారు. మాస్టర్ రాత్రి భోజనానంతరం ఆశ్రమము మేడపైన ఒక చలనచిత్రాన్ని వీక్షించారు. అభ్యాసీలు క్రమశిక్షణతో మెలగినందున అందుకు బహుమానం అన్నట్లుగా మాస్టర్ చెప్పుకోదగిన సమయాన్ని కాటేజీ బయట అభ్యాసీలతో గడిపారు. మనం వారికి కాస్త ఎడంగా ఉంటూ, క్రమశిక్షణ పాటిస్తూ ఉంటే వారు కోరుకున్నంత సేపు మనం వారి సమక్షాన్ని ఆస్వాదించే వీలవుతుందన్న విషయం అభ్యాసీలందరికీ అవగాహన అయ్యింది.

## రాయ్‌పూర్



మాస్టర్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌కు మార్చి 17న చేరుకున్నారు. అక్కడ సమీకృతులైన దాదాపు 1200 అభ్యాసీలకు సత్సంగం నిర్వహించారు. "ప్రపంచశాంతి నిమిత్తమై సామరస్య నిమిత్తమై, ప్రశాంతమైన మనుగడ నిమిత్తమై, బాబూజీ మహరాజ్ విస్పష్టంగా చెప్పినదేమంటే మనం రాత్రి 9 గంటల విశ్వ ప్రార్థన చేయకపోతే మానవాళి ఏకం అవుతుందనే ఆశ ఎన్నటికీ సఫలం కాదు", అని మాస్టర్ చెప్పారు.

18వ తేదీ ఉదయం మాస్టర్ ఆమలేశ్వర్‌లో మిషన్‌కు ఉన్న 6.5 ఎకరముల మిషన్ స్థలాన్ని సందర్శించి, సత్సంగం నిర్వహించి ధ్యానమందిరానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మిషన్ నందు మరొక ఆశ్రమ శంకుస్థాపన, వారి సమక్షంలో, వారి ప్రేమతో, ఆశీర్వచనాలతో వీక్షించడానికై వచ్చిన సమస్త సహజమార్గ గురుపరంపర సాన్నిధ్యాన్ని నేను ఇక్కడ అనుభూతి చెందాను", అని అన్నారు.

మాస్టర్ 19 ఉదయం సత్సంగం నిర్వహించారు. పిల్లలు, చిన్న చిన్న వస్తువులను తయారుచేసి వాటి అమ్మకం ద్వారా వచ్చిన డబ్బుకు తమ పాకెట్‌మనీని కలిపి ఆశ్రమ నిర్మాణం కొరకై విరాళముగా ఆ మొత్తాన్ని మాస్టర్‌కు బహూకరించారు. మాస్టర్ సంతోషంతో దానిని స్వీకరించి పెద్దవాళ్ళు కూడా తమ అనవసరమైన ఖర్చులను తగ్గించినట్లయితే, ఆ ధనాన్ని మంచి ఉద్దేశ్యం కొరకు ఉపయోగించవచ్చునన్నారు. ఆయన బస చేసిన ప్రదేశంలోనే సాయంత్రం సత్సంగం నిర్వహించి కోల్‌కతకు ప్రయాణమైనారు.

## కోల్‌కత



మాస్టర్ 20 ఉదయం కోల్‌కత చేరుకున్నారు మరుసటి రోజు ఉదయం మాస్టర్ నిర్ధారిత సమయం కన్నా ముందుగానే ధ్యానమందిరం చేరుకుని సత్సంగం నిర్వహించారు. "ప్రజలు తన వద్దకు ఆధ్యాత్మికత కొరకై కాక భౌతిక సంక్షేమం కొరకై వస్తున్నారు" అనే వేదనతో మాస్టర్ మాట్లాడారు.

బాబూజీ ఇలా అన్నారు – "నీలాంటివారు, చాలా కొద్దిమంది, బహుశా ఇద్దరో ముగ్గురో నన్ను హృదయంలో పదిలపరచుకున్నారు కనుక మీరు కొనసాగుతారు. కానీ మిగతా సోదర అభ్యాసీలు నన్నెంత మాత్రమూ లెక్క చేయరు. వారు నానుంచి తీసుకువెళ్ళడానికే వస్తారు. నిరంతరంగా తీసుకువెళ్ళాలని వారు కోరుకుంటున్నారు. వారు ధ్యానాన్ని సక్రమంగా చేయగలిగినట్లయితే వారికి సర్వ ప్రపంచాన్ని ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఒక్క సిట్టింగ్‌లో నేను అది చేయగలను కానీ వారు నాకు తీసుకు వచ్చి ఇచ్చేది కేవలం వారి దుఃఖాన్ని, వారి అనారోగ్యాన్ని మరియు నా పట్ల వారికున్న ఆగ్రహాన్నే. మీకు బోధపడిందా?"

అది ఆయనకు తీవ్రమైన నిరాశతో కూడిన క్షణం. తేజోమయ ప్రపంచంలో తన గురుదేవులకు ఎలా ముఖం చూపగలరు. ఎందుకంటే క్రమశిక్షణాబద్ధులను చేయ డానికి బదులు, అంగీకరించరాని ఆధ్యాత్మిక ప్రవృత్తికి విరుద్ధమైన ఎన్నో అభ్యర్థనలను నిరాకరించకుండా అన్నింటికీ ఆయన 'సరే' అన్నారు." మాస్టర్ చెన్నైకు 23 మార్చిన బయలుదేరారు.



## విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

మాస్టర్‌గారు మార్చి 25వ తేదీన చెన్నై నుండి విశాఖ పట్నం వచ్చారు. వారు ఆరు సంవత్సరముల వ్యవధి తరువాత విశాఖపట్నం సెంటరుకు విచ్చేసారు. దారి పొడవునా నిశ్శబ్దతతో ఉన్న 150 మంది అభ్యాసీలు, మాస్టర్‌గారికి విమానాశ్రయంలో స్వాగతం పలికారు. మధ్యాహ్న భోజనానంతరము మాస్టర్‌గారు ఆశ్రమానికి చేరువలో నున్న అతిథి గృహంలో విశ్రాంతి తీసుకున్నారు. వారు విశాఖపట్నంలో 9.09 ఎకరముల భూమిని సహజ మార్గ్ స్పిరిట్యువాలిటీ ఫౌండేషన్‌కు రిజిస్ట్రేషన్ చేశారు. విశాఖపట్నానికి 25 కి.మీ. దూరంలో నున్న ఆ భూమిలో అభ్యాసీల కాలనీ నిర్మాణం కొరకు ప్రణాళిక చేయబడింది. మాస్టర్‌గారు సాయంత్రం గం.4-30 ని॥లకు సత్సంగం నిర్వహించారు. సత్సంగమునకు సుమారు 3000 మంది అభ్యాసీలు హాజరైనారు. సత్సంగం తరువాత మాస్టర్‌గారు మాట్లాడుతూ బాబూజీ మహరాజ్ గారిచ్చిన ఒక సందేశాన్ని ఉటంకిస్తూ, "సహజమార్గ సాధన సంపూర్ణమైనదని, దానిలో ఏ విధమైన మార్పులు - చేర్పులు ఎన్నడూ చేయరాదని, ఆధ్యాత్మిక ప్రగతికి ఏ మాత్రమూ ఉపయోగపడని ఆచార వ్యవహారాల చెర నుండి బయల్పడి, సహజమార్గం ద్వారా పరిణితి చెందమని" మాస్టర్‌గారు విస్పష్టంగా చెప్పారు. ఆరోజు రాత్రి మాస్టర్‌గారు సిటీకి దూరంగా వున్న ఫాం హౌస్‌లో బసచేసి మరునాడు ఉదయం 10 గంటలకు చెన్నై చేరుకున్నారు.

మాస్టర్ ఏప్రియల్ 5వ తేదీన **తిరుచ్చి** చేరారు. వివిధ సెంటర్ల నుండి వచ్చిన సుమారు 300 మంది అభ్యాసీలు మాస్టరుగారి రాక కొరకు విమానాశ్రయంలో వేచియున్నారు. వారందరినీ చూచి మాస్టరుగారు చాలా సంతోషించారు. మాస్టర్ జానకి ఫారం చేరుకున్నారు. వారు అక్కడ వారం రోజులు ఉన్నారు. ఏప్రియల్ 12వ తేదీన మాస్టరుగారు ట్రిచి ధ్యాన మందిరంలో ఉ.7-30 ని॥లకు సత్సంగం నిర్వహించారు. తదుపరి మాస్టర్‌గారు దిండిగల్ మీదుగా తిరుపూర్‌కు ప్రయాణమైనారు.

మాస్టర్‌గారు ఉదయం 11 గంటల సమయంలో దారిలో దిండిగల్‌లో ఒక అభ్యాసీ ఇంటిలో ఒక అరగంట గడిపారు. దిండిగల్, చిన్నలపట్టి, బట్లగుండు నుండి వచ్చిన అభ్యాసీలు ఎంతో ఆనందంగా మాస్టరుగారికి స్వాగతం పలికారు.

మాస్టరుగారు చిన్నలపట్టి సెంటరు నుండి వచ్చిన అభ్యాసీలను కలుసుకున్నందుకు చాలా సంతోషించారు. మాస్టర్ 40 సం॥ల క్రితం ప్రారంభించిన చిన్నలపట్టి సెంటర్ ఈ మధ్యకాలంలో పునరుద్ధరణ గావించబడింది.

మాస్టరుగారు మార్గమధ్యంలో ధారాపురంనందు ఆత్రుతతో ఎదురుచూస్తున్న 25 మంది అభ్యాసీ సోదరులను కలిసారు. మాస్టరుగారు మధ్యాహ్నం గం.1-30 ని॥లకు తిరుపూరు చేరుకున్నారు. ప్రయాణంలో అలసిపోవుట వలన మధ్యాహ్న భోజనము ఆలస్యమైంది. ఒక అభ్యాసీ మాస్టరుగారు ఇంత ఎండలో చేసిన దూర ప్రయాణం గురించి వాకబు చేయగా మాస్టరుగారు సమాధానమిస్తూ "మనం సంతోషంగా నున్నపుడు తిండి, సుఖం లేకపోయినా పట్టించుకోమని" అన్నారు.

తిరుపూరులోని డైమండ్ జూబ్లీ పార్క్‌లో వివిధ ప్రదేశాల నుండి మరియు కేరళ నుండి వచ్చిన సుమారు 2500 మంది అభ్యాసీలు సమావేశమయ్యారు. అక్కడ మాస్టర్‌గారు ప్రతిరోజు సత్సంగాన్ని నిర్వహించారు.

బుధవారం నాడు మాస్టరుగారు ఉడుమల్ పేటను సందర్శించి అక్కడ తలపెట్టిన ధ్యానమందిర నిర్మాణమునకు శంకుస్థాపనచేశారు. ఉడుమల్‌పేట చిన్న పట్టణము. ఇక్కడ సహజమార్గము సుమారు 20 సంవత్సరాల నుండి వృద్ధి పొందుచున్నది. మాస్టరుగారు ఒక అభ్యాసీ ప్రశ్నకు సమాధానం చెబుతూ వారు టి.టి.కె. గ్రూప్ కంపెనీలో ఉన్నప్పుడు ఉడుమల్‌పేట పట్టణాన్ని చాలాసార్లు సందర్శించానని అన్నారు.

మాస్టర్ తిరుపూరులో ఉన్నప్పుడు వారి రెండు సందేశాలను ఈ సంవత్సరం విడుదల కానున్న కొత్త డివిడిలలో రికార్డ్ చేయు సమయంకూడా లభ్యమైంది.

మాస్టర్‌గారు ఏయే ప్రాంతాలను అయితే సందర్శించారో ఇప్పుడు అక్కడ సెంటర్లు, ప్రశిక్షకులు ఉన్నారు.

మాస్టరుగారు ఉదయం గం.10-30 ని॥లకు **కృష్ణగిరి**కి బయలుదేరారు. మాస్టరుగారు ఈరోడ్‌లో మధ్యాహ్న భోజనం గావించారు. మాస్టరుగారు సాయంత్రం గం.4-30 ని॥లకు కృష్ణగిరి చేరారు. మర్నాడు ఉదయం మాస్టరుగారు ధ్యానమందిరమును ప్రారంభించి వారి దివ్య సందేశమును అందించారు. ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి సుమారు 800 మంది అభ్యాసీలు హాజరైనారు.





## బెంగుళూరు

మాస్టరుగారు ఏప్రియల్ 19వ తేదీన కృష్ణగిరి నుండి బెంగుళూరులోని పరంధాం ఆశ్రమానికి విచ్చేసినారు. పరంధామ్ ఆశ్రమం నివాస ప్రాంతంలో ఉండడం వలన బెంగుళూరులోని వివిధ ప్రాంతాల వారు మరియు కర్ణాటకలోని వివిధ సెంటర్ల అభ్యాసీలు వేర్వేరు తేదీలలో సందర్శించుటకు ఏర్పాట్లు చేయబడినవి.

20వ తేదీన మాస్టర్‌గారు 5 వివాహాలను నిర్వహించారు. మాస్టర్‌గారు సంతోషంగాను, ఆరోగ్యంగాను కన్పించారు. మాస్టర్‌గారు తిరుపూర్‌లో నున్న సమయంలో వారి సందేశాల వీడియో రికార్డింగులో తీరిక లేకుండా ఉన్నారు. వారు పరంధామ్‌లో నున్న అన్ని గదులను సందర్శించి అక్కడి నివాసులకు ఆనందము కల్గించారు.






శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
H.Q. న్యూస్
మే 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 3


## కొత్త ప్రచురణలు

### వాయిస్ రియల్ (మరాఠి)




ఈ పుస్తకం మొదట 1981లో ముద్రితమైనది. దానిలో బాబూజీ మహరాజ్ ప్రసంగములు, రచనలు మరియు ఉత్తర ప్రత్యుత్తరములు ఉన్నాయి. ప్రియతమ రామచంద్రజీ ఆధ్యాత్మికత గురించి వారికున్న ప్రగాఢమైన అవగాహనను వారి సన్నిహిత సహచరులకు మరియు జనబాహుళ్యానికి తెలిపిన విషయాలు ఇందు పొందుపరిచారు.


### సహజమార్గ బ్రోచర్




సహజమార్గ పద్ధతి యొక్క ధ్యానము, సాధనల గూర్చి ఆధ్యాత్మికాన్వేషకులకు స్పష్టమైన పరిచయాన్ని ఈ కరపత్రం అందచేస్తుంది. ఈ ప్రామాణిక పరిచయాత్మక కరపత్రం సహజ మార్గంలో చేరాలనుకునే వారితో పంచుకోతగినది. ఈ కరపత్రం సహజమార్గ సాధనలోని మౌలి కాంశములతో పాటు, స్థానికంగా సంప్రదించ వలసిన వారి సమాచారం కూడా ఇస్తుంది. దీనిని సహజమార్గ పరిచయాత్మక సమావేశములలో అందచేయవచ్చును.

ఇదివరకే ఇంగ్లీషులో విడుదలైన ఈ కరపత్రం హిందీ, తమిళ, తెలుగు, కన్నడం, బెంగాలీ మరియు అస్సామ్ భాషలలో మే 2009లో విడుదల కానున్నది.

### కాన్‌స్టంట్ రిమెంబరెన్స్ - ఏప్రిల్ 2009




ఈ సంచికలో "నీవు మారడం ద్వారా నీ ప్రపంచాన్ని ఏ విధంగా మార్చవచ్చును", అనే విషయంపై మాస్టర్ గారిచ్చిన ప్రసంగం, "సంబంధ బాంధవ్యాలు" అనే అంశంపై పి.ఆర్.కృష్ణ వ్రాసిన వ్యాసం, "కృతజ్ఞత" అనే వ్యాసశీర్షిక, "ప్రపంచవ్యాప్తంగా సహజమార్గం" అను శీర్షికలో మధ్యప్రదేశ్, భోపాల్ ఆశ్రమం ప్రారం భోత్సవం, మరియు కేరళ మాలంపుఝా రిట్రీట్ సెంటర్‌కు సంబంధించిన వార్తా సమాచారం పొందు పరచబడ్డాయి.

### హిందీలో అభ్యాసీ శిక్షణా కార్యక్రమములు

షాజహాన్‌పూర్ ఆశ్రమము నందు ప్రతీ నెలా రెండవవారం సాధనలో శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై ఆదివారం మధ్యాహ్నం 12.30 ని॥ల వరకూ కొనసాగుతుంది.

**నిర్వహించనున్న కార్యక్రమ వివరములు:**

1. 7 – 12, జూలై, 2009
2. 3 – 9 ఆగస్టు, 2009
3. 8 – 13 సెప్టెంబరు, 2009
4. 6 – 11 అక్టోబరు, 2009

**దరఖాస్తులు పంపవలసిన చిరునామా:** ప్రభాకర్ కుమార్, P.O. బంకే గంజ్, లఖింపూర్ జిల్లా (Pin 262801)

ఇ–మెయిల్ - prabhatksrcm@gmail.com

## ప్రకటనలు

### మన ప్రియతమ గురువర్యుల 83వ జన్మదిన వేడుకలు

జులై 23 నుండి 25, 2009, తిరుపూరు, ఇండియా

**ఆశ - అవకాశంతో నిండిన శకము**

"మీరీ జన్మదిన వేడుకకు సిద్ధం కండి. ఏటేటా మన సోదర సోదరీల హృదయాలలో ప్రవర్ధిల్లుతున్న దాని ప్రాముఖ్యతను అది నా కుమారునికి చూపుతుంది. అతడందరికీ ప్రేమపాత్రుడు. అతడి కృషి మేమాశించిన దానికంటే ఎంతో మిన్నగా ఫలవంతమవుతోంది. అతడు భువిపై జన్మించిన ఈ పవిత్ర దినం మిషన్ చరిత్రలో చిరస్మరణీయమైన ఒక సంఘటనగా నిలిచిపోతుంది. అది ప్రజ్వలించి వ్యాప్తిచెంది ఈ వేడుకకు విశ్వసనీయతను కలిగిస్తుంది. ఈ జన్మలో అటువంటి ఈ అసాధారణ వ్యక్తిని అనుసరిస్తూ, జీవిస్తున్నందుకు మరల ఒకసారి ఆనందించండి...." – బాబూజీ మహరాజ్, విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్

మన ప్రియతమ గురువర్యుల 83వ జన్మదినోత్సవమును తిరుపూరు–ఇండియాలో జరుపుకొనుటకై వారు దయతో అనుమతించినందులకు మనందరమూ ప్రగాఢమైన కృతజ్ఞతానంద భావాలతో నిండి ఉన్నాము. http://www.srcm.org/members/24july209/indexjsp ఉత్సవమునకు సంబంధించిన తాజా సమాచారము, రిజిస్ట్రేషన్, కంఫర్ట్ ఫార్మ్ మొదలగు వాటితో కలిపి ఉన్న వివరాలు మీకు ఇక్కడ లభ్యమవుతాయి. జూన్ 15, 2009 కి ముందుగా అభ్యాసీలు రిజిస్టర్ చేసుకోవలెనని కోరడమైనది. ఇతర వివరములకు దయచేసి సెమినార్ కో–ఆర్డినేటర్లను సంప్రదించవలసిన ఇ–మెయిల్ చిరునామా ఇది : 24 జులై . helpdesk@srcm.org ను సంప్రదించవచ్చును.

### SMRTI ఫంక్షనరీస్

సహజ్‌మార్గ్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను, సహజమార్గ స్పిరిట్యువాలిటీ ఫౌండేషన్ యొక్క రిసర్చ్ & ట్రైనింగ్ బ్రాంచ్‌గా నెలకొల్పారు. క్రింద ఇవ్వబడిన కార్యకలాపాలకు నియమితులైన వారి పేర్లు ఇవి :

**డా॥ కె.ఎస్. బాలసుబ్రహ్మణ్యం** – డైరెక్టర్, రిసెర్చ్ (sanskritkannan@yahoo.com)
ట్రైనింగ్ మెటీరియల్ డెవలప్‌మెంట్ – లలితా శ్రీనివాసన్
స్కాలర్‌షిప్ ట్రైనింగ్ – డాలీ నికోలాయ్
ప్రిఫెక్ట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ – ఎన్. ప్రకాష్

**ఎన్. పద్మనాభన్** – డైరెక్టర్, ఇండియా ఆపరేషన్స్ (padu@srcm.org)
యూత్ ప్రోగ్రామ్ (AMC ట్రైనింగ్)
ఎస్. ప్రకాష్
చిల్డ్రన్ ట్రైనింగ్ ప్రోగ్రాం
వి. మధుమతి, లియారిచ్
అభ్యాసి ట్రైనింగ్ ప్రోగ్రాం (ఇండక్షన్)
కల్నల్ ఎ. రామకృష్ణన్
అభ్యాసి ట్రైనింగ్ ప్రోగ్రాం (రెగ్యులర్)
అనసూయ రామచంద్రన్
వాల్యూ బేస్డ్ స్పిరిట్యువల్ ఎడ్యుకేషన్
సీతాకుంచితపాదం మరియు రంగరాజు మాధురి
ఎస్సె కాంపిటీషన్
పునీత్ లాల్‌భాయ్, లలితారాజ్ గోపాల్ మరియు మిసాల్ మెహతా
ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్
లిజ్ కింగ్స్ నార్త్







## సత్కోల్

ఉత్తరాఖండ్ జోన్‌లోని ఫ్యాకల్టీ మెంబర్లకు శిక్షణ ఇచ్చే ఉద్దేశ్యంతో జనవరి 15-17 మూడురోజుల VBSE ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సత్కోల్ సెంటర్‌వారు నిర్వహించారు. పాల్గొన్న దాదాపు 40 మంది అభ్యాసీలు వివిధ విలువలపై తయారుచేసిన వ్యాసాలను శ్రోతల ముందు ఉంచారు. నిత్య జీవితంలో ఈ విలువలను ఏ విధంగా ఆచరించవలెను అని చర్చలు జరిపారు. విలువల ఫలితాలను నిరూపించే కథలు, కార్యక్రమములు, ఆటలు, ప్రయోగములు మొదలగు వాటిని వారు స్వీకరించారు. ప్రయోగాత్మకంగా VBSE సిలబస్ ను నేర్చుకునే విధానము ఈ కార్యక్రమంలో పొందుపరచబడింది.

## ఆసక్తికరమైన సందర్శన

USA కాలిఫోర్నియా, ఎలియాంట్ యూనివర్శిటీ నుండి మనస్తత్వ శాస్త్ర విద్యార్థుల బృందం ఒకటి ఇండియా, చెన్నై, బాబూజీ మెమోరియల్ ఆశ్రమాన్ని జనవరి 5, 2009న సందర్శించింది. సహజమార్గం గూర్చి మరియు ప్రవర్తనా సంబంధిత మనస్తత్వ శాస్త్రము పై దాని ప్రభావం గూర్చి తెలుసుకొను పర్యటనలో భాగంగా వారు ఇక్కడకు వచ్చారు. మొదటగా వారికి మన అందమైన ఆశ్రమ ప్రాంగణాన్ని, LMOIS కేంబ్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూలును చూపారు. విద్యార్థులు ఆశ్రమాన్ని తమకు చూపుతున్న అభ్యాసీలతో మాట్లాడుతూ, ప్రశ్నలు అడిగి సమాధానములను తెలుసుకున్నారు. సో॥ ఎ.పి. దొరైతో వారు పరస్పర సంభాషణలు జరిపారు. సహజమార్గము మరియు మనస్తత్వ శాస్త్ర విద్యార్థులకు అందువల్ల కలుగు అపారమైన ఉపయోగాలు అన్న విషయముపై వారిచ్చిన ఆలోచనను రేకెత్తించే ప్రసంగం ద్వారా వారి ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. అతిథులందరికీ మధ్యాహ్న భోజనం ఆశ్రమంలో ఏర్పాటు చేయబడింది. వారు మన ఆశ్రమంలో అద్భుతమైన సమయాన్ని గడిపారు. అక్కడ ఇంకా ఉండాలని వారు కోరుకున్నారు.



## MBA విద్యార్థుల మనపాక్కం ఆశ్రమ సందర్శన

మార్చి 18వ తేదీన చెన్నై, తొరైపాక్కం, స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన ఫ్యాకల్టీ మెంబర్లు 60 మంది యంబిఏ విద్యార్థులు, వారి ప్రిన్సిపల్ సత్యప్రియతో మనపాక్కం, బాబూజీ మెమోరియల్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సో॥ ఎ.పి. దొరైగారు సహజమార్గ సాధన, గురువు ఆవశ్యకత, నైతికత, ప్రవర్తనలపై మాస్టర్‌గారి బోధనలను అందిస్తూ మాట్లాడారు. విద్యార్థులు మంత్రముగ్ధులై విన్నారు. తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వారి సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశం గూర్చి విద్యార్థులు ఎంతో అనుకూల భావనతో హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ మరియు ఫ్యాకల్టీ మెంబరు ఒకరు సాధనను మొదలుపెట్టారు. అతిథులకు క్యాంటీన్‌లో సరళమైన, రుచికరమైన భోజనాన్ని అందించారు. అందరికీ పరిచయాత్మక పుస్తకాలను అందచేసి అవసరమైన సహాయాన్ని అందించగలమని హామీ ఇవ్వడం జరిగింది.



## VBSE కార్యక్రమములు

SMRTI కో-ఆర్డినేటర్ సోదరి సీతాకుంచితపాదం మరియు కోయం బత్తూరుకు చెందిన సోదరి సుబ్బలక్ష్మితో కలిసి మూడురోజుల VBSE కార్యక్రమం ఒకటి తమిళనాడు, నాదర్ సరస్వతి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మరియు సైన్స్ కాలేజ్, తేని నందు నిర్వహించారు. విలువల ఆధారిత జీవనము, సౌశీల్యం మరియు ప్రవర్తన, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, ప్రతికూల పరిస్థితుల్లో ముందుకు సాగుట, దృఢ నిశ్చయం, విలువలంటే ఏమిటి, నాయకత్వ లక్షణములు మరియు మానవ జీవిత లక్ష్యం వంటి అంశాలను విద్యార్థులకు వివ రించారు. బి.ఇడి. విద్యార్థులకు అదనంగా ఉపాధ్యాయుల పాత్ర, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అంశాలను, అధ్యాపకులకు అధ్యాపక శిక్షకుల పాత్ర, ఉపాధ్యాయుల పాత్ర, విలువలను ఎలా అమలుపరచాలి. స్ట్రెస్ మేనేజ్ మెంట్, రిలాక్సేషన్, ధ్యానం మరియు సౌశీల్య నిర్మాణం వంటి అంశాలను విశదీకరించారు.

వాస్తవానికి ఈ కార్యక్రమం అధ్యాపకులకు మరియు విద్యార్థుల కొరకై ఏర్పాటు చేసినప్పటికీ అధ్యాపకేతర సిబ్బంది, డ్రైవర్లు, అటెండర్లను కూడా కలిపి ఒక ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు. మొదట వారినుండి ప్రతికూల భావన కనిపించగా ఈ సమావేశం చివరకు చాలా మంది చలించి నట్లుగా కనిపించారు. డ్రైవర్లకు, అధ్యాపకేతర సిబ్బందికి "స్త్రీల కాలేజీల యందు పురుష డ్రైవర్ల పాత్ర", "జీవన విలువలు" అనే అంశాలను ఎంచుకున్నారు. నిర్వహించబడిన ఆచరణాత్మకమైన సమావేశము మరియు కార్యక్రమములు తమకు కొత్త అనుభవాన్ని కలిగించాయి అని అందరూ ఎంతగానో మెచ్చుకున్నారు.

## VBSE ఫ్యాకల్టీ ట్రైనింగ్, బెంగుళూరు

బెంగుళూరు బనశంకరి ఆశ్రమంలో "ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం" 28-29 మార్చి, రెండు రోజులు జరిగింది. 24 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి పూట పాల్గొన్న వారందరికీ VBSE యొక్క ప్రాముఖ్యతను అందించవలసిన ఆవశ్యకతపై మాట్లాడమన్నారు. తరువాత కార్యక్రమంలో సహజమార్గ బోధనలు, VBSE కి సంబంధించిన నిగూఢ అంశాలను వెలువరించడానికి కావలసిన భావవ్యక్తీకరణ కౌశలాన్ని పెంపొందించే అంశంపై కేంద్రీకరించబడింది. స్వచ్ఛంద సేవ ప్రాముఖ్యత వలంటీరు సక్రమ వైఖరి, ప్రజానీకంతో ప్రభావవంతంగా మాట్లాడడం, మొదలగు విషయాలను పొందుపరచారు. బృందాలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరినీ వివరించమని కోరడమైనది. ఈ బృందాలకు ప్రజలతో మాట్లాడే అనుభవంగల అభ్యాసీలు నేతృత్వం వహించారు. దీనిని అనుసరించి, రాబోయే సంవత్సరంలో ఇటువంటి కార్యక్రమములు కనీసం అయిదు అయినా నిర్వహించే బాధ్యతను చేపట్టవలసినదిగా పాల్గొన్న వారందరినీ కోరారు.

శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా

జోనల్ కార్యక్రమాలు

మే 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 3

## ప్రిఫెక్ట్ ట్రైనింగ్ కార్యక్రమం, మాలంపూఝా



మార్చి 14 మరియు 15 తేదీలలో కేరళ మాలంపూఝా రిట్రీట్ సెంటర్ నందు ప్రభావవంతమైన, గాఢమైన ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. తమిళనాడులోని గ్రామీణ సెంటర్లైన వెలూరు, ఆర్ని, పాండిచ్చేరి, విజ్జుపురం, హొసూర్, కృష్ణగిరి, ధర్మపురి, హొరూర్, ట్రిచి మరియు కరూర్ సెంటర్ల నుండి 37 మంది ప్రశిక్షకులు హాజరయ్యారు. సత్యోదయం, ప్రిసెప్టర్ల గైడ్ మరియు “విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్” నుండి అంశాలుగా ఎంచిన కొన్ని ముఖ్య విషయాలపై వివరణలను పరస్పర సంభాషణలతో జరిపారు.

సహజమార్గ మౌలికాంశములు మరియు సాధన – రాజేష్ రాథోడ్

ప్రశిక్షకుల పాత్ర, బాధ్యత మరియు విధులు – ఎన్. ప్రకాష్

విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్ – ఒక దివ్య బహుమతి – బి.జి. ప్రసన్నకృష్ణ

ప్రశిక్షకుల పని, విపులీకరణలు – జి. రాజవేల్

సహజమార్గ కుటుంబము – ఎజ్‌హిలరసి

తుదిపలుకు – సో॥ కామాక్షి నటరాజన్

ఈ కార్యక్రమానికి పరిశీలకులైన ఉత్తర, తమిళనాడు ZIC సో॥ రాజగోపాలన్ గారు, వారి అనుభవపూర్వకమైన అమూల్యమైన సహకారాన్ని అందించారు. మనలో మార్పు తెచ్చుకుని తద్వారా ఇతరులలో మార్పుకు కారణభూతులుగా కావచ్చునన్న విషయం నొక్కి వక్కాణించడమైనది. మనలో అవసరమైన మార్పులు తీసుకురావడానికి మనోబలాన్ని ఉపయోగించుకుని, పనిని త్రికరణశుద్ధిగా చేయడం వలన మన ప్రియ గురువర్యులను సంతోషముగా ఉంచగలము అనే విషయాన్ని అందరూ విస్పష్టంగా ఏకీభవించారు.

## భోపాల్

ఏప్రిల్ 5న భోపాల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఇండోర్ ఆశ్రమ మెయింటెనెన్స్ కమిటీ (AMC) వారు భోపాల్ అభ్యాసీలతో తమ అనుభవాలను పంచుకున్నారు. రెండు సంవత్సరాల క్రితం మాస్టర్ మిషన్ ఆస్తుల పర్యవేక్షణ కొరకై AMCను రూపొందించారు. ఇది ఒక కమిటీ. ఈ కమిటీలో ZIC, CIC మరియు ఆశ్రమ మేనేజర్లు శాశ్వత సభ్యులుగా ఇందులో మొత్తం 5గురు సభ్యులు ఉంటారు. AMC గూర్చిన అవగాహన అభ్యాసీలలో లేనందున ఈ కార్యక్రమం కమిటీని అందరికీ పరిచయం చేయడమే కాకుండా ఆశ్రమ కార్యకలాపాలను AMC సభ్యులకు అప్పగించే ప్రణాళిక చేయడానికి ఉపయోగపడింది. సో॥ రమాకాంత్ అగర్వాల్ మరియు సో॥ రాజేష్ రవేర్‌కర్‌లు AMC సభ్యులుగా తమ అనుభవాలను పంచుకున్నారు.

## సోలాపూర్ ఆశ్రమం



మహారాష్ట్ర, సోలాపూర్, అక్కల్‌కోట్ రోడ్, పట్టణానికి 5 కిలోమీటర్ల దూరాన గల 1.5 ఎకరముల స్థలాన్ని 29 మే 2009న కొనడం జరిగింది. ఏప్రిల్ 15, 2009న ప్రాథమిక స్థాయి నిర్మాణంగా కంచె, నీటి సౌకర్యం, విద్యుత్ మరియు ఇతర సదుపాయములతో వాచ్‌మెన్ ఇంటి కొరకై భూమి పూజ చేయడం జరిగింది. ఉదయం ఆరుగంటలకల్లా ఆశ్రమ స్థలంలో ఆత్రుత మరియు ఉత్సాహభరితమైన హృదయములు సమీకృతం అయ్యాయి. గం.6–30 ని॥లకు సత్సంగము జరుగగా సుమారు 60 మంది అభ్యాసీలు హాజరయ్యారు.

ఆశ్రమ స్థలంలో నేలను చదును చేయడం, మొక్కలు నాటడం మరియు స్థలాన్ని అభివృద్ధి పరచేందుకు అవసరమైన పనులను కష్టపడి, భక్తి శ్రద్ధలతో పనిచేయు అవకాశం లభించినందుకు అభ్యాసీలు ఆనందోత్సాహాలతో ఉన్నారు.

## కర్ణాటక సౌత్ జోన్

ZIC సో॥ శరత్ హెగ్డేతో సహా ముగ్గురు ప్రశిక్షకులు దక్షిణ కర్ణాటక మల్‌నాడ్ ప్రాంతంలోని పురోభివృద్ధి చెందుతున్న సెంటర్లలోని అభ్యాసీలను కలుసుకోవడానికై ప్రయాణమై వెళ్ళారు. కన్నడ నూతన సంవత్సరం ఉగాది రోజు మార్చి 27వ తేదీన బెంగుళూరునుండి బయలుదేరి మార్గమధ్యంలో టుమ్‌కూర్ మరియు టిప్‌టూర్ (ఇక్కడ ఆశ్రమం ఉన్నది) ల వద్ద ఆగారు. ఈ బృందం కడూర్‌కు చేరగానే ఆ సెంటర్‌లో ప్రశిక్షకుల అందుబాటుతో నిమిత్తం లేకుండగా కేవలం మాస్టర్‌పై ఆధారపడి ఎన్నో సంవత్సరాలనుండి సాధన చేస్తున్న అభ్యాసీ కుటుంబాన్ని చూచి ఆశ్చర్య చకితులైనారు. ఆ అభ్యాసీ కుటుంబం 40 నుండి 70 కిలోమీటర్ల దూరం ప్రయాణించి అప్పుడప్పుడు సిట్టింగ్ తీసుకోవడం, సత్సంగములకు హాజరవ్వడం జరుగుతోంది. ఆ అభ్యాసీ తండ్రి వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ జీవితం పట్ల అనుకూల వైఖరితో దృష్టిని కోల్పోయినప్పటికీ స్వయంగా చిన్న కొట్టును నడపడం చూచి అందరూ విస్మయానికి లోనయ్యారు.

షిమోగాలో రాత్రి బస తరువాత ఈ బృందం షిమోగా జిల్లాలోని హోస్‌నగర్‌కు బయలుదేరారు. ఇక్కడనుండి మల్‌నాడ్ అడవి మరింత దట్టమవుతుంది. సో॥ అనంత్‌రామ్‌గారి కుటుంబం సిట్టింగ్స్ తీసుకున్నారు. సమీపంలో గల హమ్‌ఛా గ్రామం నుండి ఒక సోదరి అభ్యాసీ తన ప్రాంతానికి రావలసినదిగా బృందాన్ని కోరింది. ప్రిసెప్టర్లను చూచి ఆమె ఎంతగానో ఆనందించి, సాధన ప్రారంభించిన మూడు నెలలలో తనలో చూసిన మార్పులను ఆమె వ్యక్తపరచింది. మాస్టర్‌ను చూడవలెనను కోరికను ఆమె వెలిబుచ్చింది. ఆ ప్రాంతంలోని చిన్న పట్టణాలైన తీర్థహళ్ళి మరియు కొప్ప లోని అభ్యాసీలను కలవడానికి ఈ బృందం ప్రయాణమైనది. సాయంత్రానికి చివరకు చిక్‌మంగుళూరు చేరుకున్నారు.

చివరి రోజు చిక్‌మంగుళూరులో ధ్యానంతో ప్రారంభం అయ్యింది. కొద్దిమంది అభ్యాసీలను కలవడానికి హస్సన్‌లో ఆగిన తరువాత ఈ బృందం బెంగుళూరు చేరుకుంది.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమాలు
మే 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 3

గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా వివిధ సెంటర్లలో శిక్షణా కార్యక్రమములు మరియు ముఖాముఖి కార్యక్రమములు నిర్వహించబడినవి. ఆయా సెంటర్‌ల ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా ఉండి, అభ్యాసీలు తమకు తామే శిక్షణ పొందడమే కాక పద్ధతిని నూతనంగా అర్థం చేసుకునే అవకాశాన్ని ఇటువంటి కార్యక్రమాలు కలిగిస్తాయి.

**రాణీఖేత్**

ఫిబ్రవరి 9వ తేదీన రాణీఖేత్ సెంటర్‌వారు "మాస్టర్‌తో సంబంధం" అనే అంశంపై కేంద్రీకరించి యువత కొరకు కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న వారు మొదట తమను పరిచయం చేసుకుని మాస్టర్‌తో వారిని అనుసంధాన పరచేది ఏమిటో వివరించారు. సాధన మరియు సహజ మార్గంలో విభిన్న అంశాలకు సంబంధించి 20 ప్రశ్నలతో కూడిన ఆటలో వారందరూ పాల్గొన్నారు. అభ్యాసీలు సహజమార్గాన్ని బాగా అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం సహాయపడింది.

**పితోరాఘర్**



ఉత్తరాఖండ్ లోని పితోరాఘర్ సెంటర్ నందు కొత్తగా చేరిన అభ్యాసీల కొరకై మార్చి 10-11 రెండురోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందు అభ్యాసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సహజమార్గ పరిచయం, ప్రార్థన, ధ్యానం, మరియు ప్రక్షాళన పద్ధతులతో ప్రారంభమైంది. దీనికి అనుసరణగా సౌశీల్య నిర్మాణం, సంఘంలో అభ్యాసీ పాత్ర, ప్రజలలో సహజమార్గంపై అవగాహన వంటి అంశాలపై వర్క్‌షాపు జరిగింది. రెండవరోజు గురువుపాత్ర, సోదరభావం, నిరంతర స్మరణ వంటి అంశాలపై చర్చ జరిగింది. తరువాత అభ్యాసీలు ఆరోజు జరిగిన శిక్షణా కార్యక్రమం వలన కలిగిన ప్రయోజనాలను వారంతట వారే అవలోకనం చేసుకున్నారు.

ప్రతిరోజూ రాత్రి 9 గంటల విశ్వ ప్రార్థనను తప్పక చేస్తామని వారందరూ దృఢంగా నిశ్చయించుకున్నారు.

**కాషీపూర్**

కాషీపూర్ సెంటర్‌వారు నూతన అభ్యాసీలకు శిక్షణా కార్యక్రమాన్ని ఫిబ్రవరి 15న నిర్వహించారు. 60కి పైగా అభ్యాసీలు పాల్గొన్నారు. మిషన్‌లో కొత్తగా చేరిన అభ్యాసీలకు సాధన పట్ల స్పష్టమైన అవగాహనను కలిగించుటయే ఈ కార్యక్రమ ధ్యేయము. ఈ కార్యక్రమంలో సహజమార్గ ప్రాథమిక సాధన, ప్రార్థన, ధ్యానం మరియు ప్రక్షాళనలపై ప్రసంగములు ఉన్నవి. ప్రసంగముల తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమము, నిరంతర స్మరణపై సమావేశం జరుగగా 50 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. నిరంతర స్మరణపై ఇచ్చిన ప్రసంగముల వలన పాల్గొను వారికి ఆలోచన, నిరంతర స్మరణల మధ్య గల భేదం తెలుసుకునే అవకాశం కలిగింది. అభ్యాసీల నడుమ విశాల దృక్పథం కలగడానికి ప్రశ్నోత్తరాల కార్యక్రమం దోహదపడింది.





**డాటియా**

గ్వాలియర్ నుండి 70 కిలోమీటర్ల దూరాన గల డాటియా సెంటర్‌లో పదిమంది అభ్యాసీలు హాజరవ్వగా సెంటర్ పెరుగుదలకు నేను ఏ విధంగా సహాయపడగలను అనే అంశంపై ఒక వర్క్‌షాపును నిర్వహించింది. అందుకు ఫలితంగా వారు నిరంతర స్మరణలో స్వచ్ఛంద సేవ చేయడం వలన ఎదుటివారు ప్రభావితులై మిషన్ అభివృద్ధికి దోహదపడగలరు అనే నిర్ధారణకు వచ్చారు. మనం మాస్టర్‌గారికి కృతజ్ఞతలు తెలుపుకోవడానికి ఉన్న మార్గాలలో విరాళాలు సమర్పించుకోవడం కూడా ఒకటి.

**షివ్‌పురి**



గ్వాలియర్‌కు సమీపంలోని మరియొక సెంటర్ షివ్‌పురి మార్చి 22న ఆదివారం సత్సంగానికి క్రమబద్ధంగా రాని 23 మంది అభ్యాసీలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అభ్యాసీల నడుమ క్రమశిక్షణా రాహిత్యానికి సాధన పట్ల సరియైన అవగాహన లేక పోవుటయే ముఖ్య కారణమని తెలుసుకోవడం జరిగింది. ప్రశిక్షకులు పాల్గొన్న వారితో మాట్లాడి వారి ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చారు. మాస్టర్ కృపతో పదిమంది అభ్యాసీలు సాధనను తిరిగి చేపట్టారు.

నూతన అభ్యాసీలకు మొదట ఆరునెలలు లేదా మరికొన్ని రోజులు వారి పట్ల శ్రద్ధ వహించి, విధానం పట్ల స్పష్టతను కలుగచేసి, సాధన క్రమబద్ధంగా అయ్యేటట్లు వారికి సహాయం అందించాలని భావించారు.

**ఇండోర్**

ఫిబ్రవరి నెలలో మాస్టర్ ఇండోర్ వచ్చి వెళ్ళిన తరువాత నూతన అభ్యాసీలకు ఒక సమావేశం ఏర్పాటుచేశారు. పాత కొత్త అభ్యాసీల నడుమ పరస్పర సంభాషణల మధ్య సాధనలోని విభిన్న అంశాలు, మరియు సహజమార్గ సిద్ధాంతములను ఈ సమావేశంలో విపులీకరించడం జరిగింది.

**జైపూర్**

జైపూర్ సెంటర్‌లో మార్చి 15న మార్వాడీ భాషలో నూతన అభ్యాసీలకు సమావేశం ఏర్పాటు చేయగా, అభ్యాసీల పరిచయంతో ప్రారంభమై ధ్యానం, ప్రక్షాళన మరియు ప్రార్థన వంటి ప్రాథమిక అంశాలపై ప్రసంగములు, ప్రతీ ప్రసంగము ముగింపులో ప్రశ్నోత్తరముల కార్యక్రమములతో కొనసాగినది. ప్రాంతీయ భాషలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించుట ఇదే మొదటి సారి. సమీప గ్రామాల నుండి అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరై, సహజమార్గ విధానము యొక్క ప్రాథమిక విషయాలను తమ మాతృభాషలో వివరించినందున తాము అర్థం చేసుకోగలిగామని హర్షించారు. హాజరైన దాదాపు 30 మంది అభ్యాసీలు ప్రతీ 2 లేదా 3 నెలలకు ఒకసారి ఇటువంటి కార్యక్రమములను నిర్వహించవలెనని కోరారు.

**ద్రాక్షారామం**

ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామం పట్టణం, కాకినాడకు శాటిలైట్ సెంటర్ వంటిది. ఇక్కడ 35 మంది అభ్యాసీలు ఉన్నారు. సహజమార్గ సిద్ధాంతములపై అవగాహన మరియు సాధనలో క్రమబద్ధీకరణకై, ప్రాథమిక సిద్ధాంతములు మరియు సాధనపై శిక్షణా కార్యక్రమమును మార్చి 5న నిర్వహించారు. ఈ సమావేశములు సెంటర్ కో-ఆర్డినేటర్ సో॥ వి. శివరాం గృహంలో కాకినాడ సెంటర్ ఇన్‌ఛార్జి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సెంటర్‌లో ఇటువంటి కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారి. దేవాలయ పట్టణం తలుపులు సహజమార్గానికి తెరుచుకోవడానికి ఇది ప్రారంభం అనే ఆశ అందరిలో కలిగింది.

### కాషీపూర్

కాషీపూర్ సెంటర్‌లో ఏప్రిల్ 9వ తేదీన 'ఓపెన్‌హౌస్' నిర్వహించగా 30 మంది పాల్గొన్నారు. సమతుల్యమైన మనుగడ యొక్క ప్రాధాన్యత, మనస్సును క్రమబద్ధం చేయవలసిన ఆవశ్యకత, మనుగడకు ఆవశ్యకమైన వాస్తవధ్యేయం మొదలైన అంశాలపై లోబడి ప్రసంగములు, అనంతరం ముఖాముఖీ ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగినది. పాల్గొన్న వారందరూ సంబంధిత ప్రశ్నలను అడగగలగడం, వాటికి నిర్వాహకులు అత్యుత్సాహముతో జవాబులు ఇవ్వడం చూస్తే ఓపెన్ హౌస్ ఏర్పాటు చేయడం ప్రభావవంతంగా ఉన్నదని అందరూ గమనించారు.

### బెంగుళూరు

బెంగుళూరు పరంధాం నందు మార్చి 21న "సహజమార్గ ధ్యానం" అంశంతో ఓపెన్ హౌస్ నిర్వహించారు. 2008 నవంబర్‌లో ఈ ఆశ్రమాన్ని ప్రారంభించిన తరువాత ఇది ఇక్కడ ప్రజానీకం కొరకై నిర్వహించిన మొట్టమొదట కార్యక్రమము. ఈ కార్యక్రమానికై వారు ముందుగా పంపిన ఆహ్వానానికి అనుకూలమైన స్పందనగా 80 మంది అతిథులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సో॥ సుబ్రహ్మణ్యం శంకరన్ ఇచ్చిన ధ్యానం ఆవశ్యకతపై పరిచయంతో ప్రారంభమైనది. ఆహ్వానితులను పది నిముషములు కళ్ళు మూసుకుని కూర్చోవలసినదిగా కోరడమైనది. తదుపరి "అమెరికా నిత్య జీవితంలో ధ్యానం మరియు ఆధ్యాత్మికత" అనే అంశంపై మాస్టర్‌గారు ఇచ్చిన ప్రసంగంతోకూడిన డివిడిను ప్రదర్శించారు. విభిన్న ప్రశ్నలను సమాధానంగా సహజమార్గ ధ్యానాన్ని సో॥ సుబ్రహ్మణ్యం విశదీకరించారు. పాల్గొన్నవారిని చిన్న చిన్న విభాగాలుగా విడదీసి వారికి గల సందేహనివృత్తి కొరకై అభ్యాసీలతో ముఖాముఖీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం చివరగా ధ్యానాన్ని ప్రారంభించుటకై అధిక సంఖ్యలోని వారు ఉత్సాహము చూపారు.



### గుల్బర్గా

గుల్బర్గాలోని పూజ్య దొడ్డప్ప అప్ప ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 9న ఓపెన్ హౌస్ నిర్వహించబడింది. 100 మంది వరకూ విద్యార్థులు పాల్గొన్నారు. "మనస్సు క్రమబద్ధీకరణ ద్వారా ఆత్మ పరిపూర్ణత" అను అంశంపై డా॥ గజేంద్రసింగ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి ప్రసంగించారు. కార్యక్రమం జరిగినంత సేపు పూర్తి నిశ్శబ్దతతో కూడిన వాతావరణం అంతటా అలుముకుని ప్రగాఢమైన ప్రాణాహుతిని అందరూ అనుభూతి చెందారు. ప్రసంగం తదుపరి కొద్దిసేపు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగినది. సహజమార్గంపట్ల అయిదుగురు విద్యార్థులు మిక్కిలి ఉత్సాహాన్ని చూపారు.

### హుబ్లి

హుబ్లి సెంటర్‌వారు ఎస్‌బియం ఆఫీసర్స్ క్లబ్‌లో మార్చి 12న ధ్యానం యొక్క ఉపయోగాలను అందరికీ తెలియచేయు అవకాశాన్ని ఓపెన్ హౌస్ ద్వారా అందించారు. సో॥ జి.ఎస్. కామత్ మరియు సోదరి గీతా కామత్‌లు మిషన్ గూర్చి మాట్లాడుతూ ధ్యానం ద్వారా వత్తిడిని అధిగమించవచ్చునని, మొదలైన అంశాలపై ప్రసంగించారు. పాల్గొన్న వారందరూ అత్యుత్సాహాన్ని చూపుతూ పరిచయాత్మక పుస్తకాలను కొన్నారు.

### ముంబై

ముంబైలో 'సెంట్రల్ రైల్వే ఎలక్ట్రికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్' నందు శిక్షణ పొందువారికి (ట్రైనీస్) సహజమార్గ ధ్యానమును పరిచయం చేయుటకు ఏప్రిల్ 7వ తేదీన ఒక పూట వర్క్‌షాపును నిర్వహించారు.

80 మంది ట్రైనీలు మరియు ఇన్‌స్టిట్యూట్ సంబంధిత అధికారులు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు. సో॥ తుషార్ ప్రధాన్ మన దైనందిన జీవితములో ఆధ్యాత్మికత మరియు ధ్యానం యొక్క ఆవశ్యకత మరియు ప్రాధాన్యతను వివరించారు.

సో॥ విశ్వాస్ టిల్లు సహజమార్గ సాధన మరియు వాటి అనేక అంశాలు, వ్యక్తిలో మార్పుకై ప్రాణాహుతి ఎలా సహాయం చేస్తుంది అనే విషయంపై మాట్లాడారు సో॥ శ్రీధర్ తోధా నూతన అభ్యాసీలను ఉద్దేశించి మాస్టర్ మాట్లాడిన ఒక చిన్న ప్రసంగం గల వీడియోను ప్రదర్శించారు. తదుపరి ప్రశ్నలు జవాబుల కార్యక్రమం కొనసాగింది.

అక్కడ ఉన్న శ్రోతలు దేశవ్యాప్తంగా వచ్చిన వారు ఉన్నారు. మా సేవలు కోరిన వారి ఇష్టానుసారం ఆయా ప్రాంత ప్రిసెప్టర్ల చిరునామాలను అందచేస్తామని వారికి చెప్పడం జరిగింది. ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యం వారు ప్రతీనెలా శిక్షణకై కొత్త బ్యాచ్ వస్తూ ఉంటారని, ఇటువంటి వర్క్‌షాపులను క్రమం తప్పక తమ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించవలసినదిగా కోరారు.

### రూర్కి

రూర్కి ఆశ్రమంలో మార్చి 29, 2009న ఒక ఓపెన్‌హౌస్ నిర్వహించారు. ఓపెన్ హౌస్ గూర్చి అభ్యాసీల స్నేహితులు, బంధువులకు వ్యక్తిగతంగా ఆహ్వానం పంపడమే కాక పట్టణంలోని ప్రధాన కూడలిలలో ఆశ్రమ బ్యానర్లను ఉంచడం జరిగింది.

దాదాపు 150 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. సో॥ జ్ఞానేశ్వర్ సరీన్ మరియు సోదరి చావి శ్రోతలను ఉద్దేశించి మాట్లాడి వారి సందేహాలను తీర్చారు. మధ్యాహ్న భోజనానంతరం సమావేశం కొనసాగింది.

ఈ కార్యక్రమం పట్ల శ్రోతలు అందరూ ముగ్ధులై, సాధనను చేపట్టడానికై అధిక వివరాలను తెలుసుకోవాలని ఉత్సాహపడడం చూసినవారిని ఆహ్లాదపరచింది. సుమారు 13 మంది సాధనను చేపట్టారు. ఆరోజు భారీ వర్షం కురిసినప్పటికీ కూడా ఈ సమావేశము జరుగుటను స్థానిక వార్తాపత్రికలు ప్రచురించాయి.

### సోన్‌వాడి, మహారాష్ట్ర

సోన్‌వాడి (ఔరంగాబాద్) మహారాష్ట్రలో, సోన్‌వాడి మరియు లాసుర్ నుండి సుమారు 40 మంది అభ్యాసీలు హాజరవ్వగా ఫిబ్రవరి 24వ తేదీన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం సో॥ డా. గిర్జే 'సహజమార్గ మౌలికాంశాలు' మరియు ప్రార్థన-ధ్యానంపై ఇచ్చిన వివరణలతో కార్యక్రమం ప్రారంభమైంది. తదుపరి సో॥ చౌహాన్ మరియు సో॥ చితే సోదరభావం, రాజయోగం గూర్చి ఒకరి తరువాత ఒకరు మాట్లాడారు. మధ్యాహ్న భోజనానంతరం సోన్‌వాడి స్థానిక నివాసితులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి సహజమార్గ విధానపు ధ్యానము గూర్చి పాల్గొన్న వారందరికీ విశదపరచారు. కొందరు అభ్యాసీలు కూడా తమలో కలిగిన మార్పును తెలుసుకోగలిగామని వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. అందరి సౌలభ్యత కొరకై ఈ కార్యక్రమాన్ని మరాఠి మరియు హిందీ భాషలలో నిర్వహించారు. ఒక గంట తరువాత "సోన్‌వాడి పాఠశాల" అను స్థానిక పాఠశాలలో విద్యార్థుల కొరకై విలువల ఆధారిత విద్యపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించిన సత్సంగంతో ముగిసినది.

## ఎ.పి. సౌత్ జోన్

సో॥ ఎ.పి. దొరై మిషన్ జాయింట్ సెక్రటరీ, సో॥గంగాధర్ దక్షిణ జోన్ ఇన్‌ఛార్జిగారు వెంటరాగా ఫిబ్రవరి 19న ఎమ్మిగనూరు, కర్నూలు సందర్శించారు. సో॥ ఎ.పి. దొరై ఎమ్మిగనూరులో నిర్వహించిన సత్సంగ్‌లో 40 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సో॥ గంగాధర్ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆంగ్లోన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ చక్కగా యూనిఫారమ్‌లు ధరించిన 900 మంది విద్యార్థులు మరియు ఎన్.సి.సి. బాలికల బృందం ఉన్నారు. సో॥ దొరై గారు స్కూల్‌లో జరిగిన పరేడ్, అసెంబ్లీ కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన విద్యార్థులకు ఉపయోగపడే మాస్టర్‌గారి బోధనలను గురించి మాట్లాడగా వారు చాలా శ్రద్ధతో ఆయన మాటలను విన్నారు. స్కూల్‌లో VBSE కార్యక్రమమును పరిచయం చేయదలచి విద్యార్థులందరిచే మిషన్ ప్రార్థనతో ప్రారంభించాలని నిర్ణయించారు. తరువాత సో॥ దొరైగారు సో॥ గంగాధర్‌గారి వంశ పారంపర్యపు ఇంటిలో 120 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య, ఆహారమును అందిసస్తూ నిర్వహిస్తున్న స్కూలును సందర్శించారు.





సో॥ ఎ.పి. దొరైగారు కర్నూలు నందు నిర్వహించిన సత్సంగమునకు 180 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. తరువాత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడింది. అభ్యాసీలతో జరిగిన ముఖాముఖీ చర్చలో వారు అభ్యాసీలను ప్రశ్నలు అడిగి వివరణలు ఇచ్చారు. సాయంత్రం నిర్వహించబడిన సత్సంగ్‌కు 280 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. మరో పర్యాయం జరిగిన ప్రశ్నోత్తర సమావేశంలో మాస్టర్‌గారి బోధనల నుండి సమాధానములు ఇచ్చారు. ప్రశిక్షకులతో సంబంధం, మాస్టర్‌తో సంబంధం, వ్యవహారిక జీవితంలో వచ్చే సమస్యలను, బాధలను ఏ విధమైన దృక్పథంతో చూడాలి, స్వచ్ఛంద సేవ, పిల్లల సెంటర్, మిషన్ పుస్తకాల ప్రాముఖ్యత ప్రతి నెల జరిగే ఫుల్‌డే కార్యక్రమాన్ని నిర్వహించడం వంటి విషయాల గురించి వివరించారు. సగం రోజు వరకు జరిగిన ఈ సమావేశంలో అభ్యాసీలు ఎంతో ఉత్సాహముతో పాల్గొన్నారు.

## అభ్యాసీల శిక్షణా కార్యక్రమం, ముంబై

ముంబైలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా చేరిన అభ్యాసీలకు నిర్వహించిన మౌలిక శిక్షణా కార్యక్రమాలకు అభ్యాసీలు ఉత్సాహముగా పాల్గొనడంతో అభ్యాసీల మౌలిక శిక్షణా కార్యక్రమ ఆవశ్యకతలో ఎంతగానో ఉందని పించింది. బాబూజీ మెమోరియల్ ఆశ్రమం న్యూ పన్వేల్‌లో ఫిబ్రవరి 21, 22 తేదీలలో 2009న మౌలిక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 40 మంది అభ్యాసీలో పాల్గొన్నారు. వారిలో ఇద్దరు 'మెల్ గావ్' నుండి వచ్చారు.

మాస్టర్‌గారు ఫిబ్రవరి 18, 19 తేదీలలో ముంబైలో పర్యటించారు. ఈ పర్యటన అభ్యాసీలలో ఎంతో ఆనందోత్సాహాలను నింపింది. ఫిబ్రవరి 21 సత్సంగముతో ప్రారంభమైన శిక్షణా కార్యక్రమము ఆనందకరమైన వాతావరణములో కొనసాగింది.

మొదటి రోజు శిక్షణను సాధనలోకి మౌలిక అంశాల గురించి నిర్వహించారు. ఈ సమావేశాలను అభ్యాసీలకు బాగుగా అర్థం అగుటకై ఇంగ్లీషు, హిందీ భాషలలో నిర్వహించారు. జీవిత లక్ష్యం దానిని చేరుకునే మార్గాలు, గురువు అనే విషయాలపై చర్చా కార్యక్రమం జరిగింది. చర్చకు ముందుగా 'సత్యోదయం' పుస్తకాన్ని చదవడం వల్ల చర్చలో అందరు పాల్గొని సరైన రీతిలో విషయాలను అర్థం చేసుకున్నారు. తదుపరి మాస్టరు మిషన్ మరియు డైరీ వ్రాయుట అను అంశాలపై వివరణ ఇచ్చారు. తరువాత అభ్యాసీలు వలంటీర్ వర్క్, డైరీ వ్రాయుట అనే విషయాలను వివరించడంలో నిమగ్నులైనారు. రెండవ రోజు కార్యక్రమం ఉదయం సత్సంగంతో ప్రారంభమైనది. సత్సంగం అనంతరం నిరంతర స్మరణ, జీవిత లక్ష్యం మరియు లక్ష్యాన్ని త్వరితగతిన చేరుకొనుటకై అనుసరించవలసిన మార్గాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం సహజమార్గంలో దశనియమాల మీద చర్చతో ముగిసింది.



## చిల్డ్రన్ కేంప్ ముంబై

ముంబైలో 2009 ఏప్రిల్ 10 నుండి 12 వరకు "సహజ్ ఫన్ క్యాంప్"ను నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 53 మంది పిల్లలు పాల్గొన్నారు. ఈ క్యాంపును 9 నుండి 13 సంవత్సరముల వయస్సు గల పిల్లలందరికీ నిర్వహించారు. మాస్టర్‌గారి సందర్శనతో ఉత్సాహం పొందిన వాలంటీర్లు ఆహ్లాదంతోను, విలువలతో కూడిన కార్యక్రమాల ప్రణాళికను తయారుచేశారు.

పిల్లలను ప్రేమ, సహనం, క్షమ, పట్టుదల, ఆనందం మరియు ధైర్యం అనే ఆరు గ్రూపులుగా విభజించారు. మన లక్ష్యాన్ని ఎలా చేరాలి అనే అంశాన్ని రైల్వే టైం టేబుల్ ఆధారంగా నిర్వహించారు. భోజనానంతరం పిల్లలు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించే విధముగా విండ్‌చిమ్స్‌ను తయారుచేశారు. సాయంత్రం "పిల్లలు ఎవరి శాండ్‌విచ్ వారు తయారుచేసుకుని తిన్నారు. కథాపఠనం మరియు ఖోఖో ఆట అనంతరం సమావేశం ముగిసింది. రాత్రి భోజనం తరువాత పిల్లలను మేడపైకి తీసుకుని వెళ్ళి టెలిస్కోప్‌తో నక్షత్రాలను చూపించారు.

ఏప్రిల్ 11వ తేదీన పిల్లలకు యోగ క్లాసును నిర్వహించారు. తరువాత "మేడపైనుండి క్రిందకు దిగుట అను (rappelling down) గగుర్పాటు కలిగించే కార్యక్రమాన్ని" వృత్తిపరమైన నిపుణుల సహకారంతో వారికి నిర్వహించారు. భోజనానంతరం వారి రేపల్లింగ్ డౌన్ అనుభవాన్ని గురించి ఒక పేరాను వ్రాయమన్నారు. మరియు పిల్లలచే పార్శిల్‌ను అందచేయు ఆట (passing the parcel) ఆడించారు. జీవితంలో పాటించవలసిన విలువలు అనే అంశాన్ని కేంద్రీకృతం చేసుకుని పిల్లలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా శ్రద్ధగా విశదీకరించారు. తరువాత వారికి మేడపైన ఆహ్లాదాన్ని కలిగించే సంగీతాన్ని వినిపించి ఒక చిన్న చలనచిత్రాన్ని చూపారు.

ఆదివారం ఉదయం పిల్లలు హరిత ప్రాంతాన్ని సందర్శించి ప్రకృతిలోని అందాన్ని ఆస్వాదించడం నేర్చుకున్నారు. దీని తరువాత విలువలతో కూడిన విద్య ఆధారంగా అవసరాలు మరియు కోరికలు అనే అంశం మీద ప్రయోగాలను చూపారు. తరువాత పిల్లలకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జనరల్ నాలెడ్జ్, సైన్స్, పౌరాణికం మరియు సహజమార్గ మౌలికాంశములు అనే నాలుగు అంశాలపై నిర్వహించారు. క్విజ్ కార్యక్రమంలో పిల్లలు హృదయపూర్వకంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనానంతరం పిల్లల తల్లిదండ్రులకు ఒక గంట కార్యక్రమాన్ని నిర్వహించి క్యాంప్ కార్యక్రమాలను ముగించారు.

## రాయ్‌చూర్ ఆశ్రమము, కర్ణాటక

రాయ్‌చూర్ ఆశ్రమము (ధ్యానమందిర సముదాయం) పూజ్య బాబూజీ మహరాజ్ గారిచే స్వీకరించబడిన మొట్టమొదటగా నిర్మితమైన కట్టడాలలో ఒకటిగా చెప్పవచ్చును. ఈ ఆశ్రమము సుమారు 200 మంది అభ్యాసీలు ఉండుటకై ఆవశ్యకమైన ప్రాథమిక వసతి సదుపాయములన్నింటినీ కలిగి ఉండి, పట్టణం నడి బొడ్డున ఉన్నది. ఆశ్రమం ముందుభాగంలో (ఎలివేషన్) పైకెత్తిన చేతుల దృశ్యాన్ని వర్ణాలతో చిత్రించి చిహ్నంగా ఉంచారు. గుల్బర్గాకు చెందిన ఆర్కిటెక్ట్ శ్రీ ఎల్.టి. చవాన్ గారి ప్రకారం ఈ చిహ్నం "అనంతము వైపుగా మన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని, లక్ష్యాన్ని సూచిస్తున్నట్లుగా ఉంది."

జనవరి 16, 1970న బాబూజీ మహరాజ్‌గారిచే శంకుస్థాపన చేయబడిన ఈ ఆశ్రమము ఒక అరుదైన దివ్యకృపతో నిండినట్లుగా అగుపడుతుంది.

ఆశ్రమము దాదాపు 28,300 అడుగుల (195×145) కొలతలతో ఉంది. దాని పీఠం సుమారు 140×100. ఆశ్రమాన్ని వనరుల లభ్యత మరియు ఆవశ్యకతలతో విభాగాలుగా, బలమైన నల్లరాతితో కట్టడం జరిగింది. దృఢమైన ప్రహరిగోడ ఆశ్రమ స్థలాన్ని అంతటినీ కాపాడుతోంది.

70వ దశకంలోని మిషన్ భారీ స్థలాలలో బహుశా ఈ స్థలం ఒకటిగా ఉండేది. ఆశ్రమానికి గల పెద్ద ధ్యానమందిరాన్ని 70×30 కొలతలతో విలక్షణంగా, సాంకేతికంగా, దృఢవంతమైన మరియు పగుళ్ళను అవరోధించగల ప్రీ స్ట్రెస్డ్ బీమ్స్‌తో నిర్మించారని చెపుతారు. ఒక వైపుకు ఎత్తుగా నిర్మించిన వేదిక, రెండవ వైపు విలక్షణమైన బాల్కనీ హాలు కిరుప్రక్కలా ఉన్నాయి. ఆశ్రమములో కొన్ని గదులు మరియు డార్మిటరీ కూడా ఉన్నాయి. డార్మిటరీని తొలగించి మాస్టర్‌గారి వసతి కొరకై ప్రత్యేకముగా చిన్న డైనింగ్‌హాలు, అటాచ్డ్ బాత్‌రూమ్‌లలో కల గదిగా పునరుద్ధరించారు.

ఉత్సవముల కొరకై భోజనశాలతో గల వంటగది మరియు బయట భారీ మొత్తంలో వంటలు కొరకై సరిపడా స్థలము అందుబాటులో ఉన్నాయి. సోదర సోదరీలకు వేర్వేరు బాత్‌రూమ్ బ్లాక్‌లు ఉన్నాయి. ఆశ్రమ ముందు భాగము మరియు రెండువైపులా మొక్కలు, పచ్చికతో అందంగా అలంకరించారు. వెనుక భాగాన ఆశ్రమానికి అదనపు చేర్పులు చేయడానికి లేదా ఆరుబయట భోజనాలు చేయడానికి సరిపడా ఖాళీ స్థలం ఉన్నది.

ఆశ్రమం రాయ్‌చూర్ మాణిక్‌ప్రభు టెంపుల్ రోడ్‌లోని ఎల్‌విడి కాలేజ్‌కు సమీపంలో ఉంది. ముంబై-చెన్నై మరియు బెంగుళూరు-ముంబై రైలు మార్గంలో ఈ పట్టణం ఉన్నందున ప్రయాణ సౌకర్యముగా రైలు, రోడ్డు రవాణా అందుబాటులో ఉన్నాయి.

బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, ఆశ్రమానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఆశ్రమం చుట్టుప్రక్కలా విద్యాసంస్థలనేకం ఉన్నాయి. మే 2006లో మిషన్ అధీనంలోకి ఈ ఆశ్రమము వచ్చినప్పటినుండి భండారాలు మరియు అనేకమైన శిక్షణా కార్యక్రమములు నిర్వహించడానికి దీనిని ఉపయోగిస్తున్నారు.





### జమ్ము మరియు కాశ్మీర్‌లో రిజిస్ట్రేషన్

మాస్టర్‌గారి ఆశీస్సులతో జమ్ము మరియు కాశ్మీర్‌లోని "శ్రీ రామ చంద్ర మిషన్"ను జమ్ము మరియు కాశ్మీర్ రాష్ట్రంలో సొసైటీగా నమోదు కాబడింది అని తెలుపుట మాకు ప్రగాఢమైన ఆనందాన్నిస్తోంది.

### ది స్పిరిట్యువల్ హైరార్కి పబ్లికేషన్ ట్రస్ట్

ఈ ట్రస్ట్ ఈ క్రింద ఇవ్వబడిన ట్రస్టీలతో రిజిస్టర్ చేయబడింది.

విజయ్‌కుమార్ భట్టర్ – మేనేజింగ్ ట్రస్టీ

రాజేష్ రాథోడ్ – సెక్రటరీ

ప్రవీణ్ దగ్‌ది – ట్రెజరర్

సంతోష్‌కుమార్ ఖాంజీ – ట్రస్టీ

సోదరి ఉమాప్రభు – ట్రస్టీ

SRCM మరియు SMSF రెండూ మార్చి 31, 2009 నుండి అన్ని ప్రచురణా కార్యక్రమములను నిలిపివేసింది. ఈ కొత్త సంస్థ, స్పిరిట్యువల్ హైరార్కి పబ్లికేషన్ ట్రస్ట్, ఇప్పటినుండి అన్ని ప్రచురణా నిర్వహణల అనుమతిని మిషన్ మరియు ఫౌండేషన్ నుండి పొంది ఉంటుంది.

**To subscribe to this Newsletter please visit http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp**
**For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This Newsletter is intended exclusively for the members of SRCM.